ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 19-10.2025 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో భూ యజమానుల హక్కులను పరిరక్షించడానికి సర్వేయరులు చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

2. దేశ అంతర్గత భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజీలేని పైఖరి అవలంభిస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

3. రాష్ట్రంలో పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.

4. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రానున్న 24 గంటల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

సీఎం:

రాష్ట్రంలో భూ యజమానుల హక్కులను, భూముల సరిహద్దుల పరిరక్షణ బాధ్యత లైసెన్స్ సర్వేయర్లపై ఉందని, ఈ విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో ఈరోజు సర్వేయర్లకు లైసెన్స్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి మండలానికి నలుగురు నుంచి ఆరుగురు లైసెన్స్ డ్ సర్వేయర్లను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా 3వేల465 మందిని నియమించామని ఆయన తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ భూ పరిమితి చట్టం ద్వారా గిరిజనులకు, పేదలకు లక్షలాది ఎకరాలు పంపిణీ చేసిందని ఆయన గుర్తుచేశారు. అటవీ హక్కుల చట్టం- 2006తో గిరిజనులకు న్యాయం చేసిందని ఆయన చెప్పారు.

కాగా, హైదరాబాద్ చార్మినార్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని.. నివాళి అర్పించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

DESK

బండిసంజయ్

దేశ అంతర్గత భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజీలేని పైఖరి అవలంభిస్తోందని, దేశ భద్రతకు ముప్పుగా పరిగణించేవారిని ఉపేక్షించబోమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ.. తీవ్రవాదానికి మద్దతిచ్చేవారు తమ విధానాన్ని మార్చుకోవాలని ఆయన ఈరోజు ఎక్స్ వేదికగా సూచించారు. కేంద్ర నిఘా, దర్యాప్తు సంస్థలు కేవలం తీవ్రవాద నిర్మూలనకే పరిమితం కాకుండా అవినీతి తదితర నేరాలను బయటపెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

DESK

కిషన్ రెడ్డి

తల్లిదండ్రులు పిల్లల చదువు విషయంలో శ్రద్ధ వహించాలని, వారికి ఆస్తుల కంటే మంచి విద్యను అందించేలా చూడాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన భవన్ లో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయులు, విద్యార్థుల సత్కార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యా సంస్థల్లో ఆంగ్లంతో పాటు మాతృభాషను కూడా ప్రోత్సహించాలని కిషన్ రెడ్డి సూచించారు. బడ్జెట్

పాఠశాలలో చదివే కార్మిక, పేద కుటుంబాల పిల్లలు చక్కటి ప్రతిభను ప్రదర్శిస్తున్నారని ఆయన అభినందించారు.

PN

పరిశ్రమలు - పెట్టుబడులు

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (FDI) ఆకర్షించడంలో రాష్ట్రం ముందంజలో ఉందని, అయినప్పటికీ గిట్టనివారు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రి డి. శ్రీధర్ బాబు  ఒక ప్రకటనలో ఆరోపించారు. గత ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల్లో రాష్ట్రానికి 12వేల 864 కోట్ల ఎఫ్ డీఐలు వచ్చాయని, ఇది అంతకముందు సంవత్సరంలోని పెట్టుబడుల కంటే 33 శాతం అదనమని ఆయన స్పష్టం చేశారు. అర్బన్ ఎఫ్ డీ ఐల విషయంలో దేశంలోని మూడు స్థానాల్లో హైదరాబాద్ ఒకటిగా నిలిచిందని ఆయన తెలిపారు.

DESK

KTR

ఆక్రమణల తొలగింపు పేరుతో పేదల ఇళ్లను కూలగొడుతున్న హైడ్రా.. పెద్ద నాయకుల కట్టడాలను పట్టించుకోవడం లేదని భారత రాష్ట్ర సమితి

కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారకరామారావు ఆరోపించారు. కొందరు మంత్రులకు సంబంధించిన ఇళ్లు చెరువుల్లో ఉన్నా.. పట్టించుకోవడం లేదని ఆయన ఈరోజు హైదరాబాద్ లో ఆరోపించారు. ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పతనమవుతోందని ఆయన అన్నారు.

DESK

ఉన్నతవిద్యామండలి

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ఇన్నోవేషన్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఉన్నతవిద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి అన్నారు. పారిశ్రామిక అనుసంధాన విద్యను ప్రోత్సహించే క్రమంలో గత ఏడాది కాలంలో అనేక పరిశ్రమలు సంఘాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 5 వేల మంది వివిధ పరిశ్రమల్లో శిక్షణకు ఎంపికయ్యారని తెలిపారు. వివిధ విశ్వవిద్యాలయాల సహకారంతో వచ్చే ఏడాది నుంచి డ్యూయల్ డిగ్రీ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. డిగ్రీ పట్టభద్రుల్లో కనీసం 20 శాతం పోస్టు గ్రాడ్యుయేషన్ చదివేలా, పీజీ చేసినవారిలో కనీసం 10 శాతం పరిశోధన (P.hd) చేసేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అందుకు

ప్రత్యేక ఉపకార వేతనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

DESK

POLICE-DAY

దేశవ్యాప్తంగా ఎల్లుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఢిల్లీలో జరిగే ప్రధాన కార్యక్రమంలో అక్కడి జాతీయ పోలీస్ స్మారక చిహ్నాం వద్ద రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పిస్తారు. ఈ సందర్భంగా సాయుధ పోలీస్ బలగాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా కవాతు నిర్వహిస్తారు.

MID DAY

హరీశ్ రావు

రాష్ట్రంలో పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్తికి మద్దతు ధర లేకపోవడంతో.. రైతులు తమ పంటను దళారులకు అతి

తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు సిద్ధిపేటలో ఆయన మొక్కజొన్న రైతులతో ముచ్చటించారు. రాష్ట్రంలో 6 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని, వాటికి మద్దతు ధర లేక రైతులు అయినకాడికి అమ్ముకుంటున్నారని, దీనివల్ల ఎకరానికి కనీసం 10వేల రూపాయల వరకు నష్టపోతున్నారని అన్నారు.

PTC సిద్ధిపేట

కొనుగోలు కేంద్రాలు

మంచిర్యాల జిల్లాలో 301 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈ సీజన్ లో సుమారు 3లక్షల 59 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాలుకు 2వేల 389 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలు మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు.

పీటీసీ మంచిర్యాల జిల్లా

ధాన్యం దుర్వినియోగం

గద్వాలలోని ఒక రైసుమిల్లులో 2 కోట్ల 23 లక్షల రూపాయల విలువ గల దుర్వినియోగం అయినట్లు విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ డీఎస్పీ శ్రీనివాస రావు చెప్పారు. ప్రభుత్వం మూడేళ్లలో 4 వేల 67 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించగా.. సుమారు 11వందల మెట్రిక్ టన్నుల ధాన్యం దారి మళ్లిందని డీఎస్పీ పేర్కొన్నారు.

PTC, గద్వాల

మద్యం

రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాల కోసం దరఖాస్తు గడువును ప్రభుత్వం ఈ నెల 23వ తేదీవరకు పొడిగించింది. దుకాణాల కేటాయింపునకు ఈ నెల 27వ తేదీన ఆయా కలెక్టర్ల సమక్షంలో డ్రా నిర్వహిస్తారు. ముందు నిర్ణయించిన ప్రకారం దరఖాస్తు గడువు నిన్నటితో ముగియవల్సి ఉంది. అయితే నిన్న రాష్ట్ర బంద్ నేపథ్యంలో దరఖాస్తు చేయలేకపోయామన్న ఔత్సాహికుల విజ్ఞప్తి మేరకు ఈ గడువును పెంచినట్లు ఎక్సైజ్ కమిషనర్ తెలిపారు. అలాగే మొదట నిర్ణయించిన ప్రకారం ఈ నెల 23న డ్రా తీయవల్సి ఉంది.

DESK, పీటీసీ నల్గొండ

అన్న యోజన

ప్రధానమంత్రి గరీభ్ కళ్యాణ్ అన్న యోజన కింద కరోనా సమయం నుంచి అవసరార్ధులకు కేంద్రం ఉచితంగా రేషన్ అందజేస్తోంది. దీనిపై రాజన్న సిరిసిల్లా జిల్లాకు చెందిన లబ్ధిదారు ఈర్లపల్లి వెంకటేష్ ఆకాశవాణితో మాట్లాడుతూ..

BITE

PTC సిరిసిల్ల

వాతావరణం

రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో రానున్న 24 గంటల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం, మహబూబ్నగర్, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, నాగర్ కర్నూల్ , వనపర్తి, నారాయణపేట, జోగులాంబ

గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని  పేర్కొంది. ఈమేరకు ఆయా జిల్లాలకు పసుపురంగు హెచ్చరిక జారీచేసింది.  కాగా, ఈరోజు కొన్ని ప్రాంతాల్లో అక్కడక్కడా వర్షం కురిసింది. అశ్వారావుపేటలో  3 సెంటీమీటర్లు, సత్తుపల్లి, మధిరలో ఒక్కొక్క సెంటీమీటర్ చొప్పున వర్షపాతం నమోదయ్యింది.

ఇలా ఉండగా.. ఈరోజు కురిసిన భారీ వర్షం వల్ల వరంగల్ జిల్లా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లోని మొక్కజొన్న పంట నీటి పాలైంది.

DESK , పీటీసీ వరంగల్

బాణాసంచా -  వరంగల్

అనుమలు లేకుండా బాణాసంచా విక్రయించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. అలాంటి దుకాణాలను టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. అనుమతుల్లేకుండా వ్యాపారం చేసే వారి గురించి సమాచారం ఉంటే తమకు తెలియ చేయాలని ప్రజలకు సూచించారు.

వరంగల్ జిల్లా పీటీసి

దీపావళి - ఐజీ:

దీపావళి వేళ బాణాసంచా కాల్చడంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నాసిరకం టపాసుల వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని అగ్నిమాపక శాఖ ఐజీ విక్రమ్ సింగ్ మాన్ అన్నారు. అనుకోని పరిస్థితులు ఎదురైతే అత్యవసర సేవల కోసం టోల్ ఫ్రీ నెంబర్లు, 101, 112ను సంప్రదించాలని ఆయన సూచించారు. హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో అగ్నిమాపక దళాలను సిద్ధంగా ఉంచినట్లు ఆయన తెలిపారు.

DESK